

2లో.

జూరాల గేట్లు ఎత్తివేత

RNI NO :Title-Code :-TELTEL02102

# జర్నలిస్ట్ వార్త


తెలుగు దినపత్రిక

అనుక్షణం ప్రజలపక్షం...

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పనిచేయుటకు
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా, మండల, కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను.
ఎడిటర్ : బిర్రు కరుణాకర్
Cell: 9701249103

సంపుటి - 1 సంచిక - 194 శుక్రవారం19 జూలై 2024 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts




# మాట ఇచ్చాం మాఫీ చేశాం

## కాంగ్రెస్ మాట ఇస్తే అది శిలా శాసనం : రేవంత్ రెడ్డి

- సోనియా, రాహుల్ ఇచ్చిన హామీని నెరవేర్చాం
- ఆగస్టు 15లోగా రూ.2 లక్షల ప్రక్రియ పూర్తిచేస్తాం
- పాస్‌బుక్కే ప్రాతిపదిక
- నెలాఖరున వరంగల్‌లో రాహుల్ గాంధీకి కృతజ్ఞత సభ
- రైతు రుణమాఫీ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్ జులై 18,(జర్నలిస్ట్ వార్త):** కాంగ్రెస్ మాట ఇస్తే అది శిలాశాసనని మరోసారి రుజువైందన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి . ఈరోజు రూ.1 లక్ష వరకు రుణమాఫీ చేస్తూ నిధులను విడుదల చేశారు .ఈ నేపథ్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ%ౌ% . రైతు డిక్లరేషన్‌లో చెప్పినట్లుగా రుణమాఫీ అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఎన్ని సవాళ్లు ఎదురైనా రుణమాఫీని అమలు చేస్తున్నామన్నారు.

# ఏం సాధించారని కాంగ్రెస్ సంబరాలు ?

- రైతు భరోసా సొమ్ము ఎగ్గొట్టినందుకా? : బండి సంజయ్
- రుణమాఫీలో కోత పెట్టి రైతులను మోసం చేసినందుకా?
- స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ది పొందేందుకే రుణమాఫీ డ్రామా



**హైదరాబాద్ జులై 18,(జర్నలిస్ట్ వార్త):** రుణమాఫీ చేశామంటూ కాంగ్రెస్ సంబరాలు చేసుకోవడం విడ్డూరమని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఏం సాధించారని సంబరాలు చేసుకుంటున్నారో చెప్పాలన్నారు. రబీ, ఖరీఫ్‌లో చెల్లించాల్సిన రైతు భరోసా సొమ్ము ఎగ్గొట్టినందుకా? రుణమాఫీలో కోత పెట్టి రైతులను మోసం చేసినందుకా? అని ఎద్దేవా చేశారు. పంట నష్టపరిహారం ఇవ్వకుండా అన్నదాతలను గోస పెట్టినందుకు సంబరాలు చేసుకుంటున్నారా? అని నిలదీశారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే ఈ రుణమాఫీ డ్రామా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా పేరుతో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రబీ, ఖరీఫ్ సీజన్‌లో రైతులకు, కౌలు రైతులకు రూ.15 వేలు, రైతు కూలీలకు రూ.12 వేలు ఎందుకు ఇవ్వలేదో చెప్పాలన్నారు. రైతు భరోసా సదస్సుల పేరుతో జాప్యం చేస్తూ రైతులను అరిగోస పెడతారా? అన్నారు.

# ఈ నిధులను రుణమాఫీకే వినియోగించాలి..

## ఇతర అప్పులకు జమ చేయవద్దు: భట్టివిక్రమార్క



- ఈ విషయంలో రైతులను ఇబ్బంది పెట్టవద్దని బ్యాంకర్లకు సూచన
- రూ.2 లక్షలకు పైగా రుణం ఉంటే ఆపై మొత్తాన్ని రికవరీ చేసుకోవాలని సూచన
- ఇచ్చిన మాటకు కట్టుబడి రుణమాఫీ చేశామన్న ఉపముఖ్యమంత్రి

2లో

# రైతుబంధు నిధులనే దారి మళ్లించి రుణమాఫీ చేశారు: కేటీఆర్

- రుణమాఫీ పేరిట ప్రభుత్వం తెలంగాణ రైతులను మోసం చేస్తోందని విమర్శ
- రైతుబంధు కింద జూన్ నెలలో ఇవ్వాల్సిన నిధులను రుణమాఫీకి మళ్లించారన్న కేటీఆర్
- అర్హులైన వారందరికీ రైతుబంధు విడుదల చేయాలని





# వీధికుక్కల విజృంభణపై హైకోర్టు సీరియస్

2లో.

- కుక్కల బారి నుంచి పిల్లలను రక్షించేందుకు పరిష్కార మార్గాలను అన్వేషించాలన్న హైకోర్టు
- వచ్చే వాయిదాకు పరిష్కార మార్గాలతో రావాలని సూచన
- వీధి కుక్కలను నియంత్రించేందుకు స్టెరిలైజ్ చేస్తున్నట్లు తెలిపిన ప్రభుత్వం

# పెద వాగు ప్రాజెక్టు కాలువకు గండి



2లో.

మంత్రి పొంగులేటి పర్యవేక్షణతో పెద్దవాగు నుంచి సురక్షితంగా బయటపడ్డ కూలీలు

# ఈనెల 25న రాష్ట్ర బడ్జెట్

- ఈనెల 23వ తేదీ నుంచి శాసనసభ, 24వ తేదీ నుంచి శాసనమండలి సమావేశాలు
- నోటిఫికేషన్ జారీ చేసిన గవర్నర్

4లో.



**హైదరాబాద్ జులై 18,(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్ర శాసనసభ సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. ఈనెల 23వ తేదీ నుంచి శాసనసభ సమావేశాలు, 24వ తేదీ నుంచి శాసనమండలి సమావేశాలు జరుగనున్నాయి. ఈ మేరకు తాజాగా నోటిఫికేషన్ జారీ అయ్యింది. దీనికి సంబంధించిన నోటిఫికేషన్‌ను గవర్నర్ జారీ చేశారు. మొదటి రోజున అసెంబ్లీలో కంటోన్మెంట్ దివంగత ఎమ్మెల్యే లాస్య నందితకు సంతాపం ఉండనుంది.




2లో.

# జులై 20 మధ్యాహ్నం 12 గంటల్లోపు నీట్ ఫలితాలు విడుదల చేయండి..

సుప్రీంకోర్టు ఆదేశాలు

ఫలితాలను అధికారిక ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి ఆదేశం

# వీధికుక్కల విజృంభణపై హైకోర్టు సీరియస్



**హైదరాబాద్ జులై 18,(జర్నలిస్ట్ వార్త):**
జవహర్ నగర్‌లో వీధికుక్కల దాడిలో చిన్నారి మృతి చెందిన ఘటనపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కుక్కల దాడిని రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదంటూ అసహనం వ్యక్తం చేసింది. శునకాల బారి నుంచి పిల్లలను రక్షించేందుకు పరిష్కార మార్గాలను అన్వేషించాలని సూచించింది. వచ్చే వాయిదాకు పరిష్కార మార్గాలతో రావాలని సూచించింది. జీహెచ్ఎంసీ వ్యాప్తంగా 3.79 లక్షల వీధి కుక్కలు ఉన్నాయని వాదనల సందర్భంగా అడ్వకేట్ జనరల్ కోర్టుకు తెలిపారు. వాటన్నింటినీ సంరక్షణ కేంద్రాలకు తరలించడం సాధ్యం కాదన్నారు.రోడ్లపై వ్యర్థాల కారణంగా కుక్కల స్వైరవిహారం ఎక్కువైందని హైకోర్టు పేర్కొంది. వ్యర్థాలను నిర్మూలించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించింది.వీధి కుక్కలను నియంత్రించేందుకు స్టెరిలైజ్ చేస్తున్నట్లు ఏజీ... కోర్టుకు తెలిపారు. స్టెరిలైజ్ ద్వారా వీధికుక్కల దాడులను ఎలా ఆపుతారని హైకోర్టు ప్రశ్నించింది. కుక్కల దాడులను అరికట్టేందుకు ఆరు రాష్ట్రస్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు ఏజీ తెలిపారు. జంతు సంక్షేమ కమిటీలతో రాష్ట్రస్థాయి కమిటీలు సమన్వయం చేసుకొని పరిష్కారం చూపాలని హైకోర్టు సూచించింది. తదుపరి విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది.

# ఈ నిధులను రుణమాఫీకే వినియోగించాలి..

**హైదరాబాద్ జులై 18,(జర్నలిస్ట్ వార్త):**
రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులను రుణమాఫీకే వినియోగించాలని, ఇతర అప్పులకు ఎట్టి పరిస్థితుల్లోనూ జమ చేయవద్దని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క సూచించారు. ఈ విషయంలో రైతులను ఇబ్బంది పెట్టవద్దన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుతో కలిసి ఆయన బ్యాంకర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రైతు రుణమాఫీ దేశంలోనే చారిత్రాత్మక నిర్ణయమన్నారు. రూ.2 లక్షల రుణమాఫీ పథకం ద్వారా ఒకేసారి రూ.31 వేల కోట్లు ఏ రాష్ట్రంలోనూ మాఫీ చేయలేదన్నారు.ఆగస్ట్ నెల రాకముందే రుణమాఫీ కింద రూ.31 వేల కోట్లను విడుదల చేస్తామన్నారు. ఈరోజు 11 లక్షలకు పైగా రైతులకు రూ.6 వేల కోట్లు విడుదల చేస్తున్నట్లు చెప్పారు. ఈ నెలలోనె రెండో దఫా రూ.1.50 లక్షల వరకు రుణమాఫీ చేస్తామన్నారు. ఆ తర్వాత రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. రూ.2 లక్షలకు పైగా రుణం ఉన్న రైతులతో బ్యాంకర్లు మాట్లాడి మిగతా సొమ్మును రికవరీ చేసుకోవాలన్నారు. ప్రభుత్వం మంజూరు చేసే రూ.2 లక్షలతో కలిపి మొత్తంగా ఏ రైతూ బ్యాంకులకు అప్పు ఉండకూడదన్నారు.పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి, తాను రైతు రుణమాఫీ గ్యారెంటీ కార్డుపై సంతకం చేసి ప్రచారంలోకి వెళ్లామన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి తు.చ తప్పకుండా రైతు రుణమాఫీని అమలు చేసి చూపిస్తున్నామన్నారు. దేశ బ్యాంకింగ్ రంగంలో ఇంత పెద్ద మొత్తంలో ఒకేసారి రికవరీ కావడం ఓ చరిత్ర అన్నారు. కార్పోరేట్ బ్యాంకింగ్ చరిత్రలోనూ ఇంతలా ఒకేసారి జరగలేదన్నారు.



# రైతుబంధు నిధులనే దారి మళ్లించి రుణమాఫీ చేశారు: కేటీఆర్

**హైదరాబాద్ జులై 18,(జర్నలిస్ట్ వార్త):**
రైతుబంధు నిధులనే దారి మళ్లించి రుణమాఫీ చేశారని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపణలు చేశారు. గురువారం ఆయన ఎక్స్ వేదికగా ప్రభుత్వంపై మండిపడ్డారు. రుణమాఫీ పేరిట రేవంత్ ప్రభుత్వం మరోసారి తెలంగాణ రైతులను మోసం చేస్తోందన్నారు. రైతుబంధు కింద జూన్ నెలలో ఇవ్వాల్సిన నిధుల నుంచి రూ.7 వేల కోట్లు రుణమాఫీకి దారి మళ్లించారన్నారు.రైతుబంధు డబ్బుల నుంచి కొంత విదిల్చి రుణమాఫీ చేస్తున్నట్లు చెబుతున్నారని మండిపడ్డారు. 40 లక్షలకు పైగా రైతులు రూ.1 లక్ష రుణాలు తీసుకుంటే కేవలం 11 లక్షల మందినే ఎలా ఎంపిక చేశారని ప్రశ్నించారు. 2014, 2018లో కేసీఆర్ ప్రభుత్వం, రుణమాఫీతో పోలిస్తే పావువంతు రైతులకే అర్హత కల్పించారన్నారు.
2014లో కేసీఆర్ ప్రభుత్వం లక్ష లోపు రుణాలను మాఫీ చేయడానికి రూ.16,144 కోట్లు వెచ్చించిందని, దీంతో 35 లక్షల మంది వరకు రైతులకు లబ్ధి చేకూరిందన్నారు. 2018లో 37 లక్షల మందికి 19 వేల కోట్లకు పైగా మాఫీ చేశామన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేయాలని, అర్హులైన వారందరికీ రైతుబంధు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# జులై 20 మధ్యాహ్నం 12 గంటల్లోపు నీట్ ఫలితాలు విడుదల చేయండి.. సుప్రీంకోర్టు ఆదేశాలు

**హైదరాబాద్ జులై 18,(జర్నలిస్ట్ వార్త):**
ఎల్లుండి (శనివారం) మధ్యాహ్నం 12 గంటల్లో నీట్-యూజీ ఫలితాలను విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్ట్ గురువారం ఆదేశించింది. ఈ మేరకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి (%చీూ%) ఆదేశాలు జారీ చేసింది. నగరాల వారీగా, కేంద్రాల వారీగా అందరి ఫలితాలను విడుదల చేయాలని, అయితే అభ్యర్థుల వివరాలు బహిర్గతం కాకుండా గుర్తింపుపై మాస్క్ వేసి ప్రచురించాలని నీట్ కమిటీకి స్పష్టం చేసింది. నీట్-యూజీ పరీక్షలో అవకతవకలు జరిగాయంటూ దాఖలైన పిటిషన్లపై భారత ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్, జడ్జిలు జేబీ పార్థివాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా విద్యార్థుల అందరి ఫలితాలను విడుదల చేయాలంటూ ఓ అభ్యర్థి దాఖలు చేసిన పిటిషన్‌పై సీనియర్ న్యాయవాది నరేంద్ర హుడా వాదనలు వినిపించారు. ఫలితాలను ప్రకటించాలని కోరారు. అయితే ఫలితాలను విడుదల చేస్తే విద్యార్థుల వ్యక్తిగత వివరాలు బయటపడతాయని సొలిసిటర్ జనరల్ వాదించారు. దీనిపై సీజేఐ చంద్రచూడ్ స్పందిస్తూ.. పరీక్ష కేంద్రాల వారీగా డమ్మీ రోల్ నంబర్లతో ఎందుకు ప్రకటించకూడదని ప్రశ్నించారు.
ఇరు పక్షాల వాదనలు విన్న కోర్ట్ నీట్-యూజీ 2024లో విద్యార్థులు సాధించిన మార్కులను ప్రకటించాలని స్పష్టం చేసింది. ఇదే సమయంలో విద్యార్థుల గుర్తింపు బహిర్గతం కాకుండా జాగ్రత్త పడాలని పేర్కొంది. పాట్నా, హజారీబాగ్‌లలో లీకేజీ జరిగినట్టు ఒప్పుకున్నారని, అయితే ఈ లీకేజీ ఆ కేంద్రాలకే పరిమితమైందా? లేదా ఇంకా వ్యాపించిందా? అనే నిర్ధారణ కావాల్సి ఉందని డీవై చంద్రచూడ్ అన్నారు. ఫలితాలు ప్రకటించకపోవడంతో విద్యార్థులు నిశ్చేష్టులు అయ్యారని వ్యాఖ్యానించారు. అయితే కేంద్రాల వారీగా మార్కులు గమనిద్దామని చంద్రచూడ్ అన్నారు. కాగా

# 21,22 తేదీలలో సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళీ జాతర

**హైదరాబాద్ జులై 18,(జర్నలిస్ట్ వార్త):**
ఆషాఢ మాసం బోనాలు సందర్భంగా ఈ నెల 21, 22 తేదీలలో జరిగే సికింద్రాబాద్ ఉజ్జయని మహంకాళీ జాతరను వైభవంగా నిర్వహించుటకు ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణ పాటించాలని రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ కోరారు. గురువారం దేవాదాయ శాఖ రాష్ట్ర కార్యాలయంలో జోగినీలతో ప్రత్యేకంగా సమావేశమైనారు. జోగినిలతో ప్రభుత్వ%శీ% మొదటి సారి ఇటువంటి సమావేశాన్ని నిర్వహించింది. ప్రభుత్వం చేపట్టే చర్యలకు పూర్తిగా సహకరిస్తామని జోగినీలు ముక్త కంఠంతో అంగీకరించారు. శాంతిభద్రతలు కాపాడుట చాలా ముఖ్యమని గమనించాలని జోగినిలకు అధికారులు సూచించారు. జోగినిలు, శివశక్తులతో పాటు



గరిష్టంగా 5 గురిని అనుమతించనున్నట్లు వెల్లడించారు. అడిషనల్ సి.పి. విక్రంసింగ్ మాన్, నార్త్ జోన్ డిసిపి రష్మి పెరుమాళ్,
రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ యం. హనుమంతరావు, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఈ సమావేశంలో పాల్గొని, మహంకాళీ జాతరను ప్రశాం తంగా నిర్వహించుటకు , అమ్మవారిని దర్శించుకునేం దుకు, బోనాలు సమర్పణకు బోనం తీసుకు వచ్చే జోగినీలు, శివశక్తులకు మధ్యాహ్నం 1.30 నుండి సాయంత్రం 4 గంటల వరకు బాటా చౌరస్తా నుండి రావాలని కోరారు. దేశంలో తెలంగాణకు ప్రత్యేక గుర్తింపుగా నిలిచిన బోనాలు జాతరలో జోగినిలు పాత్రను ప్రశంసించారు. ఫలహారం బండ్లను రాత్రి 12 గంటలకు క్లోజ్ చేయాలని చెప్పారు. మహంకాళీ జాతరను వైభవంగా నిర్వహించుటకు పటిష్టమైన బారికేడ్లు, తాగునీటి వసతి, క్యూ లైన్లను ఏర్పాటు చేశారు. సమావేశంలో జ్యోగినిలు శ్యామల, వైష్ణవి, రాధిక , వెన్నెల, విశాఖ, శ్రుతి , క్రాంతి తదితరులు మాట్లాడారు. తమకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపి, ప్రభుత్వ మునకు సహకరి%శీ% చుటకు అందరూ అంగీకరించారు.

# జూరాల గేట్లు ఎత్తివేత


**హైదరాబాద్ జులై 18,(జర్నలిస్ట్ వార్త):**
ఎగువ రాష్ట్రాల్లో కృష్ణానది పరివాహకంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. మహారాష్ట్ర,కర్ణాటక రాష్ట్రాల్లో అల్మట్టి , నారాయణపూర్ జలాశయాలు గరిష్ట స్థాయికి చేరి నిండుకుండలను తలపిస్తున్నాయి. వరదనీటిని సమన్వయం చేసుకుంటూ ఇప్పటికే ఈ రెండు ప్రాజెక్టుల గేట్లు ఎత్తివేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎగువ నుంచి వచ్చే 46195క్యూసెక్కుల వరదనీటి ప్రవాహాలను దృష్టిలో పెట్టుకుని గురువారం నాడు జూరాల ప్రాజెక్టు గేట్లను ఎత్తివేసింది. దీంతో జూరాల నుంచి 30,013క్యూసెక్కుల వరద దిగువన శ్రీశైలం జలాశయం దిశగా పరుగులు పెడుతోంది. అల్మట్టి నుంచి 65వేలక్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.
తుంగభద్ర ప్రాజెక్టులోకి కూడా వదర ప్రవాహం భారీగా పెరిగింది.ఎగువ నుంచి 1,12,221క్యూసెక్కుల నీరు చేరుతోంది. ప్రాజెక్టులో నీటి నిలువ 50.82టిఎంసీలకు పెరిగింది. శ్రీశైలం ప్రాజెక్టులోకి ఎగువ నుంచి 7186క్యూసెక్కుల నీరు



చేరుతుండగా , దిగువన తాగు నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ద్వారా 20557క్యూసెక్కుల నీటిని నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు విడుదల చేస్తున్నారు.
గోదావరి నదిలో వరద ప్రవాహాలు పెరుగుతూ వస్తున్నాయి. ఎగువ నుంచి శ్రీరాం సాగర్‌కు 20833క్యూసెక్కుల నీరు చేరుతోంది. ఎల్లంపల్లి ప్రాజెక్టుకు 2479క్యూసెక్కులు చేరుతోంది. తుపాకుల గూడెం వద్ద సమక్కసాగర్‌కు 238250క్యూసెక్కులు చేరుతుండగా, సీతమ్మ సాగర్‌కు 164314క్యూసెక్కుల వరద చేరుతుండగా వచ్చిన నీటిని వచ్చినట్టు దిగువకు విడుదల చేస్తున్నారు.

# పెద వాగు ప్రాజెక్టు కాలువకు గండి

## మంత్రి పొంగులేటి పర్యవేక్షణతో పెద్దవాగు నుంచి సురక్షితంగా బయటపడ్డ కూలీలు



**కొత్తగూడెం జులై 18,(జర్నలిస్ట్ వార్త):**
భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట పెద్దవాగులో చిక్కుకున్న వారిని కాపాడేందుకు స్వయంగా రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి రంగ లోకి దిగారు. విషయం తెలిసిన వెంటనే ఆయన హైదరాబాద్ నుంచి భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్, ఎస్పీలకు స్వయంగా ఫోన్ చేసి అక్కడి పరిస్థితిపై పూర్తి వివరాలు తెలుసుకున్నారు.
పెద్దవాగు సంఘటన ప్రాంతం ఆంధ్రప్రదేశ్ కు



దగ్గరలో ఉండడంతో ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ తో మంత్రి స్వయంగా మాట్లాడారు. మంత్రి విజ్ఞప్తి మేరకు, ఆ వాగులో చిక్కుకున్న 30 మంది కూలీలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేకంగా రెండు హెలికాప్టర్లను ఏర్పాటు చేసి వారిని రక్షించింది.%సహాయక చర్యలలో పాల్గొని ప్రజల ప్రాణాలను కాపాడినందుకు గాను, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు..మిగిలిన మరో అయిదుగురిని బయటికి తీసుకురావడానికి అవసరమైన చర్యలు తీస్కోవాలని కూడా అధికారులకు సూచించారు.అందరు
పరిస్థితి అదుపులోకి వచ్చేవరకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అధికారులు సమన్వయంతో పని చేయాలని భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ ను ఆదేశించారు. ఎలాంటి ప్రాణనష్టం, ఆస్తినష్టం జరగకుండా చూడాలని అధికారులను కోరార్ను



మొత్తం పరిస్థితిని మంత్రి ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తున్నారు.

**ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించండి ..**


భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలోని పెద్దవాగు గేట్లు ఎత్తడంతో దిగువ భాగం, లోతట్టు ప్రాంతాల్లో భారీగా వరద నీరు చేరిందని, ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా తక్షణమే రక్షణ చర్యలు చేపట్టాలని పొంగులేటి తెలిపారు. నీటిపారుదల శాఖ, ఇతర అధికారులు, యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి ఎక్కడా ఇబ్బంది తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. నారాయణపురం, ప్రమాదం తలెత్తే లోతట్టు ప్రాంతాల్లోని వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు .

# మాట ఇచ్చాం మాఫీ చేశాం

**(మొదటి పేజీ తరువాయి)**
నాడు తెలంగాణ ఇచ్చి సోనియా గాంధీ నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చారన్నారు. ఇప్పుడు తమ ప్రభుత్వం రుణమాఫీ అమలును నెరవేర్చిందన్నారు.
రైతు రుణమాఫీకి రేషన్ కార్డు ప్రాతిపదిక కాదని%శౌ% పాస్ బుక్ మాత్రమే ప్రాతిపదిక అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కొంతమంది రైతు రుణమాఫీకి రేషన్ కార్డు ప్రాతిపదిక అని అసత్యాలు, అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు. కానీ రుణమాఫీకి పాస్ బుక్ మాత్రమే కొలబద్ద అన్నారు. కొంతమంది దొంగమాటలు నమ్మవద్దన్నారు. రుణమాఫీ కావాలంటే భూమి ఉండాలి%శౌ% పాస్ బుక్ ఉండాలి%శౌ% రుణం తెచ్చుకొని ఉండాలని వ్యాఖ్యానించారు. రుణమాఫీకి సంబంధించి ఏదైనా సాంకేతిక లోపం వస్తే బ్యాంకు అధికారుల వద్దకు వెళ్లాలని సూచించారు. వారు కూడా సహకరిస్తారన్నారు.
%బీఆర్ఎస్ 2014లో రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిందని, 2018లోనూ అదే హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, కానీ అమలు చేయలేదని విమర్శించారు. కానీ మనం ఎనిమిది నెలల్లో మాటను నిలబెట్టుకున్నామన్నారు. తద్వారా ఆదర్శవంతమైన పాలన అందిస్తున్నామన్నారు. తన జీవితంలో ఇది మరుపురాని రోజు అన్నారు. రైతును రాజును చేయడమే తమ ప్రభుత్వం లక్ష్యమన్నారు. రైతులు తలెత్తుకునేలా ఈ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.
వరంగల్ సభలో ఇచ్చిన డిక్లరేషన్ మేరకు రైతు రుణాలను మాఫీ చేస్తున్నట్లు చెప్పారు. ఇది తొలి విడత మాఫీ మాత్రమేనని, ఆగస్ట్‌లోగా రూ.2 లక్షల వరకు రుణాలు ఉన్న అన్నీ మాఫీ చేస్తామన్నారు. తాను ఢిల్లీకి వెళ్లి, ఈ నెలాఖరులో వరంగల్‌లో భారీ బహిరంగ సభను నిర్వహిస్తామన్నారు. ఏ వరంగల్ గడ్డ మీద రుణమాఫీ మాట ఇచ్చామో ఆ మాట నిలబెట్టుకున్న సందర్భంగా రాహుల్ గాంధీని పిలిచి సభ ఏర్పాటు చేసి సంబరాలు చేసుకుందామన్నారు.

# పదవులు.. రాజీనామాలు నాకేం కొత్త కాదు!

హైదరాబాద్: **జులై 18,(జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణలో రుణమాఫీ వ్యవహారంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుల మధ్య గత కొన్ని రోజులుగా సవాళ్ల పర్వం నడుస్తోన్న సంగతి తెలిసిందే.ముందుగా చెప్పినట్లుగానే రేవంత్‌రెడ్డి ఆగస్టు కంటే ముందే రుణమాఫీ చేసి చూపించారు. ఈ క్రమంలో హరీష్‌రావు రాజీనామా చేయాలని కాంగ్రెస్ నుంచి పెద్దఎత్తున డిమాండ్లు వస్తున్నాయి. మరోవైపు సోషల్ మీడియా వేదికగా కూడా ఈ రాజీనామాపై విమర్శలు వస్తున్న నేపథ్యంలో ఎట్టకేలకు హరీష్ స్పందించారు. రాజీనామాకు సిద్ధమేనని అంటూ మరికొన్ని విషయాలు ప్రస్తావిస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు.



"సీఎం రేవంత్ రెడ్డి గారూ.. తెలంగాణ ఉద్యమ సమయంలో పదవికి రాజీనామా చేయకుండా వెన్నుచూపి పారిపోయింది తమరు. కొడంగల్లో ఓడిపోతే రాజకీయ సన్యాసం చేస్తానని ప్రకటించి, వెన్నుచూపి పారిపోయింది తమరు. రేవంత్ రెడ్డి గారు, నిరంతరంగా పారిపోయిన చరిత్ర నీది, అనునిత్యం ప్రజల పక్షాన నిలిచిన చరిత్ర నాది. పదవుల కోసం మీరు పెదవులు మూసుకొని కూర్చుంటే, మంత్రి, ఎమ్మెల్యే పదవులను సైతం తృణ ప్రాయంగా భావించి రాజీనామా చేసిన చరిత్ర నాది" అని హరీష్ రావు స్పష్టం చేశారు.
"నాకు పదవులు కొత్త కాదు, రాజీనామాలు కొత్త కాదు. ప్రజలకు, రైతులకు, పేదలకు, అణగారిన వర్గాలకు నా వల్ల మంచి జరుగుతుంది అంటే నేను ఎన్నిసార్లు పదవులకు రాజీనామా చేయడానికైనా వెనుకాడను. మరోసారి చెబుతున్నా.. ఆగస్ట్ 15 వరకు రాష్ట్రంలోని రైతులందరికీ రూ. 2లక్షల రుణమాఫీ, ఆరు గ్యారెంటీలు (అందులోని 13హామీలు) సంపూర్ణంగా అమలు చేసి చూపించు. నేను రాజీనామాకు సిద్ధం. చేయని పక్షంలో నువ్వు సిద్ధమా..?" అని రేవంత్ రెడ్డికి మరోసారి హరీష్ సవాల్ విసిరారు.

# ఒకే రోజు రెండు ఇండ్లలో చోరీ

## నగదు, బంగారం ఎత్తుకెళ్లిన దుండగులు

## కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న యస్ ఐ ఈట సైదులు







గరిడేపల్లి **జులై 18,(జర్నలిస్ట్ వార్త):** ఒకే రోజు రెండు చోరీలు జరిగిన సంఘటన గరిడేపల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. గరిడేపల్లి యస్ ఐ ఈట సైదులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో టీచర్ గా పని చేస్తున్న మహమ్మద్ ఖాజా మోహినుద్దీన్ అనునతను మండల కేంద్రంలోని ఎడవెల్లి వెంకట్ రెడ్డి ఇంటిలో కిరాయికి ఉంటున్నారు. అయితే ఆయన మొహర్రం పండుగ సందర్భంగా తన సొంత ఊరు అయిన కోదాడకు వెళ్ళగా 17 తారీకు గురువారం రోజు అర్ధరాత్రి సమయంలో ఎవరు గుర్తు తెలియని వ్యక్తులు ఆయన ఇంటిలోకి వెళ్లి బీరువాలోని తులం న్నర బంగారు వస్తువులు గోల్డ్ బ్రాస్లెట్ చైన్ లాకెట్ చెవి దిద్దులు దొంగిలించుకుని వెళ్లారని మహమ్మద్ ఖాజా మొయినుద్దీన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు యస్ ఐ ఈట సైదులు తెలిపారు. అదే రోజు అర్ధరాత్రి సమయంలో మండల కేంద్రానికి చెందిన యనమందల రామచంద్రరావు ఇంటిలో ఎవరో గుర్తు తెలియని దుండగులు ప్రవేశించి బీరువాలోని 1,50,000 నగదు దొంగిలించినట్లు ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు యస్ ఐ ఈట సైదులు తెలిపారు.

# ముఖ్యమంత్రికి పాలాభిషేకం

మరికల్ మండలం మరియు ధన్వాడ మండలాల్లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీ ప్రకారంగా ఏకకాలంలో 2లక్షల రూపాయల రుణమాఫీ చెయ్యబోతున్న సందర్భంగా బైకు ర్యాలీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి మరియు నారాయణపేట డిసిసి అధ్యక్షులు కె.ప్రశాంత్ కుమార్ రెడ్డి పాల్గొనరు









**మహబూబ్ నగర్ జులై 18,(జర్నలిస్ట్ వార్త):**
అలాగే రైతన్నలకు ఇచ్చినా హామీ ప్రకారంగా ఏకకాలంలో రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చెయ్యబోతున్న తరుణంలో మరికల్ మండల ప్రియదర్శిని ఇందిరాగాంధీ చౌరస్తా మరియు ధన్వాడ చౌరస్తాలో. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం చేయడం జరిగింది.. అలాగే ధన్వాడ మండల రైతు వేదిక దగ్గర రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి 2లక్షల రుణమాఫీ డిజిటల్ కార్యక్రమమును లాంచింగ్ బటన్ తో నిర్వహించిన డిజిటల్ సమావేశ ఏర్పాటు కార్యక్రమంలో నారాయణపేట జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి డిసిసి అధ్యక్షులుకె.ప్రశాంత్ కుమార్ రెడ్డి తదితరులు
ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు,ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు,ముఖ్య నాయకులు నాయకులు,%చీూఖ×% అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,మరికల్ కాంగ్రెస్ పార్టీ మండల కార్యవర్గము,ధన్వాడ కాంగ్రెస్ పార్టీ మండల కార్యవర్గ తదితరులు పాల్గొనడం జరిగింది..

# ఘనంగా జర్నలిస్టు సతీష్ యాదవ్ జన్మదిన వేడుకలు



సూర్యాపేట **జులై 18,(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి టి ఆర్ 9 న్యూస్ ఛానల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ కొరివి సతీష్ యాదవ్ జన్మదిన వేడుకలు బుధవారం అసోసియేషన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి వర్కింగ్ ప్రెసిడెంట్ ధూపాటి శ్యాంబాబు రాష్ట్ర సహాయ కార్యదర్శి చిలుకల చిరంజీవి సూర్యాపేట పట్టణ ఉపాధ్యక్షులు తప్పి అనిల్ అదేవిధంగా యోయో టీవీ ఛానల్ రిపోర్టర్ జానపాటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ వి కాలేజీలో డ్రగ్స్ నిర్మూలన అవగాహన కార్యక్రమం నిర్వహించిన డి.ఎస్.పి.



సూర్యాపేట **జులై 18,(జర్నలిస్ట్ వార్త):**
ఈరోజు జిల్లా.ఎస్పి ఆదేశాల మేరకు డ్రగ్స్ నిర్మూలన అవగాహన కార్యక్రమం నిర్వహించిన సూర్యాపేట డి.ఎస్.పి రవి. సూర్యాపేట పట్టణం, ఎస్ వి ఇంజనీరింగ్ కళాశాల నందు విద్యార్థులకు అవగాహన కల్పించారు. డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు యువత బానిస కావద్దు అని వాటి నిర్మూలనలో భాగస్వామ్యం కావాలని అన్నారు. ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు కళాశాలలో యాంటీ డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు చేస్తున్నాం అన్నారు. ఇన్స్పెక్టర్ రాజశేఖర్, కళాశాల డైరెక్టర్ కిరణ్, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# డీఎస్సీ పరీక్షలపై జోక్యానికి హైకోర్టు నిరాకరణ

## 2.45 లక్షల మంది హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారు
## పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి: ఏజీ
## యథాతథంగా డీఎస్సీ పరీక్షలు



**హైదరాబాద్ జులై 18,(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల్లో 11 వేల ఉపాధ్యాయ పోస్టు ల భర్తీకి నిర్వహిస్తున్న డీఎస్సీ పరీక్షల్లో జోక్యానికి హైకోర్టు నిరాకరించింది.
పరీక్షలు వాయిదా వేయాలంటూ దాఖలైన పిటిషన్‌లో ఎలాంటి ఉత్తర్వులు జారీచేయడానికి హైకోర్టు ఆసక్తి చూపకుండా విచారణను వాయిదా వేసింది. దీంతో ఈనెల 18 నుంచి ప్రారంభమైన డీఎస్సీ పరీక్షలు యథాతథంగా కొనసాగనున్నాయి. డీఎస్సీ- 2024 పరీక్షలను వాయిదా వేసేలా ఆదేశించాలని.. పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు తగిన సమ యం ఇవ్వకుండా హడావుడిగా పరీక్షలు నిర్వహిస్తున్నారని పేర్కొంటూ రాంపల్లి అశోక్, మరో తొమ్మిది మంది అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ పుల్ల కార్తీక్ ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది.పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలను వినిపిస్తూ.. టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రూప్-1, గ్రూప్-2, ఇతర కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించిన పోస్టులకు అభ్యర్థులు సిద్ధమవుతున్నారని.. ఈ నేపథ్యంలో తగిన సమయం ఇవ్వకుండా ప్రభుత్వం పరీక్షల విషయంలో హడావుడిగా ముందుకెళ్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అదనపు అడ్వొకేట్ జనరల్ తేరా రజినీకాంత్‌రెడ్డి వాదనలను వినిపిస్తూ.. టీచర్ పోస్టుల భర్తీకి ఎన్నో ఏళ్లుగా అభ్యర్థులు ఎదురుచూస్తున్నారని.. ప్రభుత్వం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తిచేసిందని.. గురువారం నుంచి వచ్చేనెల 5 వరకు పరీక్షలు కొనసాగనున్నాయని పేర్కొన్నారు.
ఇప్పటికే 2.45 లక్షల మంది హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకుని పరీక్షలకు హాజరయ్యేందుకు సిద్ధమయ్యారని పేర్కొన్నారు. ఎవరికీ లేని అభ్యంతరం పిటిషనర్లకు ఎందుకని ప్రశ్నించారు. సెంటర్ల గుర్తింపు,. ప్రశ్నపత్రాల పంపిణీ, సిబ్బందికి విధుల కేటాయింపు, ఇన్విజిలేషన్, లాజిస్టిక్స్ తదితర అన్ని ఏర్పాట్లు పూర్తయిన దశలో పరీక్షలను వాయిదా వేయాలని కోరడం సమంజసం కాదని విన్నవించారు. వాదనలను నమోదు చేసుకున్న ధర్మాసనం.. ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వడానికి ఇష్టపడలేదు. తదుపరి విచారణ వచ్చేనెల 28కి వాయిదా వేసింది.

# ఈనెల 25న రాష్ట్ర బడ్జెట్

**హైదరాబాద్ జులై 18,(జర్నలిస్ట్ వార్త):**

రాష్ట్ర శాసనసభ సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. ఈనెల 23వ తేదీ నుంచి శాసనసభ సమావేశాలు, 24వ తేదీ నుంచి శాసనమండలి సమావేశాలు జరుగనున్నాయి. ఈ మేరకు తాజాగా నోటిఫికేషన్ జారీ అయ్యింది. దీనికి సంబంధించిన నోటిఫికేషన్‌ను గవర్నర్ జారీ చేశారు. మొదటి రోజున అసెంబ్లీలో కంటోన్మెంట్ దివంగత ఎమ్మెల్యే లాస్య నందితకు సంతాపం ఉండనుంది. ఈ నెల 25వ తేదీన పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఈనెల 23న కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే పూర్తిస్థాయి బడ్జెట్‌లో రాష్ట్రానికి కేటాయించే గ్రాంట్లు, ఇతర నిధులను పరిశీలించి బడ్జెట్‌కు తుదిరూపం ఇవ్వనున్నారు. ఈనెల 25వ తేదీన అసెంబ్లీ కమిటీ హాల్లో కేబినెట్ సమావేశం నిర్వహించి బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు అనుమతివ్వనుంది. నాలుగు నెలల కోసం ఫిబ్రవరి నెలలో అసెంబ్లీ ఆమోదించిన రూ.2.75 లక్షల కోట్ల ఓటాన్ బడ్జెట్ ఈ నెలాఖరుతో ముగియనుంది.



సుమారు పది రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు జరిగే అవకాశం ఉంది. బడ్జెట్‌తో పాటు ధరణి, రైతుభరోసా, స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లు, జాబ్ క్యాలండర్, సంక్షేమ పథకాల్లో అక్రమంగా లబ్ధి పొందిన వారి నుంచి రికవరీ, తెలంగాణ తల్లి విగ్రహం, ప్రభుత్వం చిహ్నం తదితర అంశాలపై అసెంబ్లీలో చర్చించి తీర్మానం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. గత అసెంబ్లీ సమావేశాలకు ప్రధాన ప్రతిపక్ష నేత కెసిఆర్ గైర్హజరయ్యారు. కానీ, ఈ సారి సమావేశాలకు తాను హాజరవుతానని ఇటీవలే కెసిఆర్ ప్రకటించడంతో రానున్న సమావేశాలపై ఆసక్తి నెలకొంది. అసెంబ్లీలో ప్రతిపక్ష బిఆర్ఎస్ ఫిరాయింపుల చట్టంపై చర్చించే అవకాశం ఉన్నట్టుగా తెలిసింది. కాగా, అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌కు 64, సిపిఐ ఒక సీటుతో కలిపి 65 మంది ఎమ్మెల్యేల బలం ఉండగా, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవగా ప్రస్తుతం బిఆర్ఎస్‌కు చెందిన ఎమ్మెల్యేలు 10 మంది కాంగ్రెస్‌లో చేరడంతో ఆ పార్టీ బలం 76కు చేరింది.


వారం క్రితం సమావేశాల భద్రతా ఏర్పాట్లపై సమీక్ష ఈనెల 11వ తేదీన శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అధ్యక్షతన వివిధ శాఖాధికారులతో అసెంబ్లీ సమావేశాల గురించి సమీక్ష నిర్వహించారు. అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష జరిపారు. ఈ సమావేశాలకు ఎలాంటి ఆటంకం కలుగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు ఆదేశాలిచ్చారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టడంతో ఆర్థిక శాఖ అధికారులతో కూడా శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చర్చించారు. ఇప్పుడు రైతు రుణమాఫీ రూ.30 వేల కోట్లతో ఆగస్టు చివరి నాటికి పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూనుకుంది. ఈ క్రమంలో నేడు రుణమాఫీ నిధులు మొదటి విడతగా రూ.7వేల కోట్లను రూ.1.50 లక్షల కంటే తక్కువ మాఫీ ఉన్న రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసింది.

# తెరుచుకున్న పూరీ రత్నభాండాగారం

### ప్రత్యేక పూజలు నిర్వహించిన పర్యవేక్షక కమిటీ స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచిన అధికారులు

**పూరీ/ హైదరాబాద్ జులై 18,(జర్నలిస్ట్ వార్త):**

పూరీ జగన్నాథుడి అమూల్య నిధి భద్రపర్చి ఉన్న రత్న భాండార్‌ను అధికారులు గురువారం మరోసారి తెరిచారు. 46 ఏళ్ల తర్వాత ఆదివారం తొలిసారి రత్నభాండాగారాన్ని తెరిచిన అధికారులు గురువారం మరోసారి తలుపులు తెరిచారు. రహస్య గదిని తెరిచే ముందు పర్యవేక్షక కమిటీ ముందుగా ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగన్నాథుడి దర్శనం చేసుకున్న తర్వాతే మరోసారి రత్నభాండాగారాన్ని తెరిచారు. రహస్య గదిలో ఉన్న పెట్టెలోని ఆభరణాలను ఆలయంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలో భద్రపరిచి%ా%ఈ పక్రియ మొత్తం పూర్తయిన తర్వాత ఆభరణాలను వేరేచోటుకి తరలించనున్నారు. జగన్నాథుడి దర్శనాన్ని భక్తులు రెండు అంచెల్లో చేసుకుం టారు. కొన్నిసార్లు నాట్యమండపం దగ్గరే భక్తులను ఆపేస్తారు. మరికొన్నిసార్లు జగన్మో హనం వరకూ పంపిస్తారు. ఆ పక్కనే రత్నభాండారం ఉంది. ఇక్కడ మూడు చాంబర్లుం టాయి.మొదటి చాంబర్లో%ా% రెగ్యులర్‌గా స్వామివారికి వినియోగించే నగలుం టాయి. ఏడాదికి ఐదుసార్లు వీటిని స్వామివారికి అల్లన్కరిస్తుంటారు. భాండార్ అధిపతి దగ్గర ఈ తాళం ఉంటుంది. రెండో చాంబర్లో.. తలుపుకి మూడు తాళాలుంటాయి. ఓ తాళం గజపతి మహారాజుల దగ్గర, రెండో తాళం భాండార్ అధికారి దగ్గర, మూడో తాళం కలెక్టర్ ఆఫీసులో ఉంటుంది..ఈ మూడు తాళాలతో ఒకేసారి తెరవాలి. దీనికి ప్రభుత్వ అనుమతి కావాలి.. 1978లో ఆఖరిసారిగా తెరిచి లెక్కించారు.. 70 రోజుల పాటూ లెక్కించి ఆ జాబితాను సిద్దం చేశారు. అప్పటి నుంచి మూడేళ్లకో సారి తెరవాలని అనుకు న్నారు కానీ మళ్లీ తెరవలేదు. 2018లో కోర్టు, పురావస్తు శాఖ కూడా తెరవాలని చెప్పడంతో ఓ తాళం పోయిందన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ రత్న భాండార్ 46 సంవత్సరాల తర్వాత తెరిచారు. బయట గది పర్యవేక్షణ ముగించి ఆభరణాలను అక్కడి నుంచి తీసేసి ఖాళీ చేశారు.





లోపల గది తెరిచేందుకు ప్రయత్నించి ప్రయ త్నించి చివరకు విరగ్గొట్టి లోనికి ప్రవేశించినట్లు సీఎవో మరోసారి గుర్తు చేశారు. అయితే ఆరోజు సమయం సరిపోవకపోవడంతో ఆభరణాల తరలింపు పక్రియ చేపట్టకుండా ఆపేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన మార్గ దర్శకాల ప్రకారం బయట, లోపల గదుల్లో ఉన్న ఆభరణాల తరలింపు పూర్తయ్యాక%ా% మరమ్మ తుల కోసం భారత పురావస్తు శాఖకి అప్ప గిస్తారు. పురావస్తు శాఖ మరమ్మతులు పూర్తి చేసిన తర్వాత.. తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్‌లో ఉన్న ఆభరణాలను తిరిగి రత్నభాండాగారంలోకి చేర్చేస్తారు.

జగన్నాథుడి సంపద గురించి ఆలయంలో%ా% జయ విజయుల ద్వారం పక్కన గోడపై ఓ శాసనం ఉంటుంది. 1466లో ఎన్నో దండ య్రాత్రల తర్వాత గజపతి రాజులు అంతులేని సంపద ఆలయానికి తీసుకొ చ్చారని ఆ శాసనంలో ఉంది. ఆ తర్వాత ఎందరో మహా రాజులు జగన్నాథుడికి భారీ సం పదను సమకూర్చారు. ఇంకా పూరీ ఆలయంలో అనంతమైన సంపద ఉందని చెబుతూ ఎన్నో శాసనాలున్నాయి. ప్రస్తుతానికి ఆభరణాలు వేరేచోటుకి తరలించి%ా% రత్న భాండాగారం మరమ్మతులు పూర్తయిన తర్వాత తిరిగి ఆభరణాలను అక్కడే భద్రపరచనున్నారు

# శ్వేత పత్రాల విడుదలపై..
# గేరు మార్చిన సీఎంచంద్రబాబు.!

**అమరావతి జులై 18,(జర్నలిస్ట్ వార్త):**

ఏపీలో కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చాక పలు కీలక నిర్ణయాలు వెలువడుతున్నాయి. అదే సమయంలో గత వైసీపీ పాలనపై శ్వేతపత్రాలు కూడా విడుదలవుతున్నాయి. ఇప్పటికే అమరావతి, పోలవరం, మైనింగ్, సహజవనరుల దోపిడీపై శ్వేతపత్రాలు విడుదల చేసిన సీఎం చంద్రబాబు.. వైసీపీ పాలనలో ఆయా రంగాల్లో రాష్ట్రం ఎలా నష్టపోయిందో వివరించే ప్రయత్నం చేస్తున్నారు. అయితే ఇవాళ మాత్రం చంద్రబాబు శ్వేతపత్రాలపై అనూహ్య నిర్ణయం తీసుకున్నారు.

రాష్ట్రంలో అధికారంలోకి రాగానే గత వైసీపీ పాలనపై 7 నుంచి 8 శ్వేతపత్రాలు విడుదల చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ఇందులో గత వైసీపీ పాలనలో ఆయా రంగాల్లో చోటు చేసుకున్న అక్రమాలను గణాంకాలతో సహా అధికారుల నుంచి తీసుకుని శ్వేతపత్రాల రూపంలో విడుదల చేస్తున్నారు. అయితే ఇప్పటికే విడుదల చేసిన శ్వేతపత్రాల్ని చంద్రబాబు సచివాలయం నుంచి విడుదల చేశారు. ఇదే క్రమంలో ఇవాళ శాంతిభద్రతలపై శ్వేతపత్రం విడుదలకు సిద్ధమయ్యారు. కానీ హఠాత్తుగా వెనక్కి తగ్గారు.




రాష్ట్ర ప్రభుత్వం వెలువరిస్తున్న శ్వేతపత్రాల్లో మిగిలిన మూడింటిని అసెంబ్లీలో విడుదల చేయాలని నిర్ణయించినట్లు సమాచార పౌరసంబంధాల శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. ఇందులో శాంతి భద్రతలు, ఆర్థిక, ఎక్సైజ్ శాఖల శ్వేతపత్రాలు ఉన్నాయి. వీటిని త్వరలో ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో విడుదల చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. అయితే ఈ నిర్ణయం వెనుక అసలు కారణం వేరే ఉందనే చర్చ జరుగుతోంది.

రాష్ట్రంలో కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చాక వరుసగా చిన్నారులపై అత్యాచారాలు, ప్రత్యర్థి వైసీపీ నేతలపై దాడులు చోటు చేసుకుంటున్నాయి. విన్న వినుకొండలో వైసీపీ నేత రషీద్ నరికివేత, ఇవాళ పుంగనూరులో రాళ్ల దాడి ఇలా వరుసగా శాంతిభద్రతలను ప్రశ్నించేలా ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో శాంతిభద్రతలపై శ్వేతపత్రం ఇస్తే విపక్షాలు టార్గెట్ చేసే అవక్షాశం ఉండటంతో వెనక్కి తగ్గారని చెప్తున్నారు. ఎలాగో దీనిపై వెనక్కి తగ్గారు కాబట్టి మిగిలినవి కూడా అసెంబ్లీలోనే ఇచ్చేస్తే మీడియా ప్రశ్నలతో ఇబ్బంది ఉండదని భావించినట్లు కనిపిస్తోంది.

# రైతుల ఇంట ప్రభుత్వం సిరులుపంట

### దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్ రెడ్డి సంతోషం వెక్తం




**మహబూబ్ నగర్ జులై 18,(జర్నలిస్ట్ వార్త):** రైతుల ఇంట ప్రభుత్వం సిరులు పండించేందుకు సర్వం సిద్ధమైంది, తెలంగాణ రైతంగంలో నైరాశ్యం పొయి వ్యవసాయంపై ఆశలు చిగురించే పండుగ చేరువైంది, తెలంగాణ రైతంగంలో ఉద్విగ్న మైన క్షణాలకు సమయం వచ్చేసింది,దేశంలోనే అత్యంత భారీ రైతు సంక్షేమ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వం నేడు శ్రీకారం చుడుతోంది, సాగు రైతుని రుణాల ఊబిలో నుంచి బయటికి తీసుకొచ్చే అద్భుత ఆర్థిక స్వావలంబన పథకం 'రుణమాఫీ' నేడు పురుడు పోసుకుంటుంది,రైతును రాజు చేసే వ్యవసాయం దండుగ కాదు... పండుగ అని కాంగ్రెస్ సర్కార్ చేతల్లో చూపే క్షణాలు ఈరోజు ప్రజల ముంగిట వాలనున్నాయి...

# ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోంది

### మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ చీఫ్ జగన్

**ఎవరి స్థాయిలో వాళ్లు అమలు చేస్తున్నారని మండిపాటు**

**హత్యలు, అత్యాచారాలకు చిరునామాగా ఏపీని మార్చేశారని ఆరోపణ**



**అమరావతి జులై 18,(జర్నలిస్ట్ వార్త):**

ఆంధ్రప్రదేశ్ లో రాక్షస పాలన కొనసాగుతోందని, రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందని మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ చీఫ్ జగన్ మండిపడ్డారు. వినుకొండలో వైసీపీ కార్యకర్త రషీద్ హత్యపై జగన్ స్పందించారు. రషీద్ కుటుంబానికి సానుభూతి తెలిపారు. కొత్త ప్రభుత్వం అధికారం చేపట్టి నెలన్నర రోజులు మాత్రమే అయిందని గుర్తుచేశారు. ఈలోపే రాష్ట్రాన్ని హత్యలు, అత్యాచారాలకు కేరాఫ్ అడ్రస్ గా మార్చేశారంటూ టీడీపీ సర్కారుపై తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ అన్నది ఎక్కడా కనిపించడంలేదని, ప్రజల మాన, ప్రాణాలకు రక్షణ కరవైందని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీని అణగదొక్కడమే లక్ష్యంగా ఈ దారుణాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.రాజకీయ కక్షతో దాడులకు తెగబడుతున్నారని జగన్ విమర్శించారు. వినుకొండలో బుధవారం రాత్రి జరిగిన హత్య రాజకీయ కక్ష సాధింపునకు పరాకాష్ఠ అని చెప్పారు. ఈ దారుణం ప్రభుత్వానికి సిగ్గుచేటని మండిపడ్డారు. ముఖ్యమంత్రి సహా బాధ్యతతో వ్యవహరించాల్సిన వ్యక్తులు రాజకీయ దురుద్దేశాలతో ఇలాంటి దారుణాలను ప్రోత్సహిస్తున్నారని జగన్ ఆరోపించారు. ఎవరి స్థాయిలో వాళ్లు రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ, పోలీసు సహా యంత్రాంగాలన్నింటినీ నిర్వీర్యం చేశారని అన్నారు. దీంతో నేరగాళ్లు, హంతకులు చెలరేగిపోతున్నారని విమర్శించారు.అధికారం శాశ్వతం కాదని గుర్తెరిగి హింసాత్మక విధానాలు వీడాలని చంద్రబాబును జగన్ గట్టిగా హెచ్చరించారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత జరిగిన హింసాత్మక ఘటనలపై కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలతో ప్రత్యేక విచారణ జరిపించాలని జగన్ డిమాండ్ చేశారు. ఏపీలో దిగజారిన శాంతిభద్రతల పరిస్థితులపై దృష్టిపెట్టాలని ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్‌షా లకు విజ్ఞప్తి చేసినట్లు ట్వీట్ లో తెలిపారు. బాధితులకు పార్టీ తరపున అండగా నిలబడతామని, అన్ని రకాలుగా ఆదుకుంటామని పార్టీ కార్యకర్తలకు జగన్ హామీ ఇచ్చారు.

# కఠిన చట్టాల పేరుతో బెయిలివ్వకుండా ఆపలేరు: సుప్రీం

**న్యూఢిల్లీ, / హైదరాబాద్ జులై 18,(జర్నలిస్ట్ వార్త):**



నేర శిక్షాస్మృతిలోని కఠిన చట్ట నిబంధనలు నిందితులకు బెయిలివ్వకుండా రాజ్యాంగబద్ధ కోర్టులను ఆపలేవని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

21వ రాజ్యాంగ నిబంధన ప్రసాదించిన జీవించే హక్కు, వ్యక్తి స్వేచ్ఛ విస్తృతమైనవీ, పవిత్రమైనవని తేల్చి చెప్పింది. చట్ట వ్యతిరేక కార్యకలాపాల నివారణ చట్టం(ఉపా) కింద అరెస్టయిన నేపాలీ పౌరుడు షేక్ జావేద్ ఇక్బాల్‌కు బెయిలు మంజూరు చేస్తూ విడుదల చేయాలని ఆదేశించింది. జస్టిస్ జేబీ పార్థీవాలా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌ల ధర్మాసనం ఈ మేరకు తీర్పునిచ్చింది. ఎంత కఠినమైన శిక్షాస్మృతి చట్ట నిబంధన అయినా దాని అర్థాన్ని తీసుకొనే సమయం లో రాజ్యాంగ న్యాయస్థానం(హైకోర్టు, సుప్రీంకోర్టు) రాజ్యాంగ విలువలకు, చట్టబద్ధ పాలనకు కట్టుబడి ఉండాలని చెప్పింది. ఆ రెండింటిలోనూ వ్యక్తి స్వేచ్ఛ అంతర్లీనంగా ఉంటుందని వివరించింది.ఈ నేపాలీ వ్యక్తి కేసులో రాజ్యాంగ న్యాయస్థానం బెయిలు ఇవ్వొచ్చు.. ఇవ్వకపోవచ్చు కానీ ఫలానా చట్టం కింద బెయిలు ఇవ్వడం కుదరదని చెప్పడం తప్పే అవుతుందని స్పష్టం చేసింది. ఇక్బాల్ నేపాల్లో భారతదేశపు నకిలీ నోట్లను చెలామణి చేస్తున్నట్లు అంగీకరించాడని పోలీసులు ప్రకటించారు. అతని మీద 489(బి), 489(సి) కింద నకిలీ నోట్లు ఉంచుకున్నాడని, నకిలీ నోట్లు చెలామణి చేస్తున్నాడని కేసు పెట్టారు. దానికి తీవ్రవాదులపై ప్రయోగించే ఉపా చట్టాన్ని జోడించారు. ఇక్బాల్ తొమ్మిదేళ్లుగా కస్టడీలో ఉన్నాడని, ఈకేసు ఇప్పట్లో తేలే వాతావరణం కనబడటం లేదని నిందితుడి తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకువచ్చారు.ఇక్బాల్ తీవ్రమైన నేరానికి పాల్పడ్డాడని, నేపాలీ పౌరుడు అయినందున దేశం విడిచి పారిపోయే ప్రమాదం ఉందని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ న్యాయవాదులు సుప్రీంకోర్టుకు విన్నవించారు. నత్తనడకన నడుస్తున్న ఈ కేసు ఎప్పట్లోగా తేలుతుందో స్పష్టత లేదని కోర్టు అభిప్రాయపడింది. పాస్‌పోర్టు, పౌరసత్వ పత్రాలను తీసుకొని అతన్ని విడుదల చేయాలని ఆదేశించింది. ఇప్పటికే స్వాధీ నం చేసుకుంటే ట్రయల్ కోర్టుకు అప్పగించాలని పేర్కొంది. ట్రయల్ కోర్టు విచారణకు క్రమం తప్పకుండా హాజరు కావాలని నిందితుడికి చెప్పింది. విచారణ పూర్తయ్యే దాకా పక్షం రోజులకు ఒకసారి పోలీసు స్టేషన్‌కు వచ్చి సంతకం పెట్టాలని ట్రయల్ కోర్టు నిబంధన పెట్టొచ్చని సూచించింది.



# పాటతోనే కాదు.. అందంతోనూ మతులు పోగొడుతున్న శ్రేయా గోషాల్

శ్రేయా గోషాల్ .. ఈపేరు తెలియని ఆ గ్రాతం వినని వారంటూ ప్రస్తుతం మన దేశంలో ఎవరూ ఉండరు. చిన్న వయస్సులోనే గాయనిగా ఆరంగేట్రం చేసి అతి తక్కువ సమయంలో దేశ వ్యాప్తంగా అన్ని భాషల్లోనూ తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సుస్థిరం చేసుకుంది. ఎలాంటి కఠినమైన పాటకైనా తన గాత్రంతో ప్రాణం పోస్తూ మెలోడీ క్వీన్‌గా అభిమానులతో నిరాజనాలు అందుకుంటోంది. తనకు మరెవరు సాటిలేదని నిరూపించుకుంటోంది. అయితే శ్రేయా గోషాల్ ఈసారి పాటతో కాకుండా తన డ్రెస్సింగ్‌తో వార్తల్లో నిలిచింది. తాజాగా ముంబైలో అంబాని  ఇంట అంబరాన్నంటేలా జరిగిన వివాహ వేడుకలో గాయని శ్రేయా గోషాల్ ఇతర సింగర్స్‌తో కలిసి ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొంది. ఈ సందర్భంగా అక్కడ ఈవెంట్‌లో పాల్గొన్నన్ని రోజులు ప్రత్యేకంగా డిజైన్ దుస్తులు ధరించి అహుతులను తనవైపు తిప్పుకునేలా చేసింది. అందరిలోనూ ప్రత్యేక అకర్షణగా నిలిచింది. వివాహ సంబురాల్లో భాగంగా మూడో రోజు జరిగిన అశీర్వాద్ వేడుకలో బంగారు వర్ణం జరి అంచు డ్రెస్ ధరించి మెస్మరైజ్ చేసింది. తాజాగా శ్రేయ పుష్ప 2 ది రూల్ సినిమాలో సూసేకి అనే పాటతో పలకరించింది. అంతేకాదు ఇదే పాటను ఆరు భాషల్లోనూ పాడడం విశేషం.




## శివకార్తికేయన్ థియేటర్లలోకి వచ్చే టైం ఫిక్స్

కోలీవుడ్‌లో వరుస సినిమాలతో బిజీగా ఉన్న స్టార్ యాక్టర్లలో ఒకరు శివకార్తికేయన్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టిన శివకార్తికేయన్ కాంపౌండ్ నుంచి రాబోతున్న మోస్ట్ ఎవెయిటెడ్ చిత్రాల్లో ఒకటి  రాజ్‌కుమార్ పెరియసామి  దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ అమరన్ టైటిల్‌తో తెరకెక్కుతోంది. ముందుగా అందించిన అప్‌డేట్ ప్రకారం సస్పెన్స్ వార్తేంటో క్లారిటీ ఇచ్చేశారు మేకర్స్. చాలా మంది మూవీ లవర్స్ ఊహించినట్టుగానే అమరన్ విడుదల తేదీపై క్లారిటీ ఇచ్చారు. హీరోగా కనిపించని వ్యక్తి.. మేజర్ ముకుంద్ వరదరాజన్ స్ఫూర్తితో ఈ దీపావళిని జరుపుకుందాం. అక్టోబర్ 31న అమరన్ ప్రేక్షకుల ముందుకు వస్తోంది అంటూ ట్వీట్ చేశారు మేకర్స్. శివకార్తికేయన్ రక్తపు మరకలతో కనిపిస్తుండగా.. బ్యాక్ డ్రాప్‌లో జాతీయ జెండాను చూడొచ్చు. ఈ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో సాయిపల్లవి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. విశ్వరూపం ఫేం రాహుల్ బోస్  విలన్‌గా నటిస్తున్నాడు. కథానుగుణంగా కశ్మీర్‌లో కీలక సన్నివేశాలను చిత్రీకరించింది అమరన్ టీం. కశ్మీర్‌లో 75 రోజులపాటు అమరన్ లాంగ్ షెడ్యూల్ పూర్తి చేశారు. ఇప్పటికే ఎస్‌కే 21 కశ్మీర్ షూటింగ్ లొకేషన్‌లో సాయిపల్లవి, శివకార్తికేయన్ దిగిన ఫొటోలు నెటిజన్లను ఇంప్రెస్ చేస్తున్నాయి. మరోవైపు సినిమా కోసం గైడ్ చేసిన రియల్ హీరోలు ఇండియన్ మిలటరీ జవాన్లకు ధన్యవాదాలు తెలియజేస్తూ అమరన్ టీం రిలీజ్ చేసిన వీడియో ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తోంది.



# మాస్ బీట్‌తో మార్ ముంత..

రామ్ పోతినేని, పూరి జగన్నాథ్ కాంబోలో రూపొందిన సెన్సేషనల్ హిట్ 'ఇస్మార్ట్ శంకర్' సినిమా థియేటర్లలో విడుదల కాకముందే మ్యూజికల్ హిట్ అయ్యింది. అలాగే ఈ డెడ్లీ కాంబినేషన్‌లో సెకెండ్ మూవీ ఆల్బమ్ కూడా విడుదలకు ముందే చార్ట్‌బస్టర్‌గా మారింది. 'ఇస్మార్ట్ శంకర్'కి సీక్వెల్ అయిన 'డబుల్ ఇస్మార్ట్' చిత్రానికి మ్యూజిక్ అందిస్తున్న మణిశర్మ మరో మాస్-అపీలింగ్ చార్ట్‌బస్టర్ ఆల్బమ్‌ను స్కోర్ చేశారు. 'ఫస్ట్ సింగిల్ 'స్టెప్పా మార్..'కి థంపింగ్ రెస్పాన్స్ వచ్చింది. మంగళవారం సినిమాలోని సెకెండ్ సింగిల్ 'మార్ ముంత చోడ్ చింత..' విడుదలైంది. కాసర్ల శ్యామ్ రాసిన లిరిక్స్ పెక్యూలర్‌గా ఉన్నాయి. హైదరాబాద్ యాసలో అద్భుతంగా ఆకట్టుకున్నాయి. ఇది దేశీ పార్టీ నెంబర్‌కి వైబ్‌ని యాడ్ చేస్తోంది. మణి శర్మ కంపోజిషన్ వెరీ నేటివ్ ఫోక్‌తో ఆకట్టుకుంది. బీట్స్ చాలా హైగా ఉన్నాయి. రాహుల్ సిప్లిగంజ్, ధనుంజన్ సీపాన, కీర్తన శర్మ త్రయం ఈ పాటకు వోకల్స్ అందించారు. వారి వోకల్స్ పాటలోని ఎనర్జీకి పెర్ఫెక్ట్‌గా మ్యాచ్ అయ్యాయి. రామ్ ఎనర్జీ నెక్స్ట్ లెవల్‌లో ఉంది. ఆయన డ్యాన్స్ కన్నుల పండువగా ఉంది. హుక్ స్టెప్ ఇన్‌స్టంట్‌గా పాపులర్ అయ్యింది. రామ్‌తో పాటు కాలు కదిపిన కావ్య థాపర్ ఈ పాటలో పెర్ఫెక్ట్ గ్లామర్‌ని యాడ్ చేశారు, లైవ్లీ సెట్స్‌లో షూట్ చేశారు. దేశీ పార్టీస్ టైంలో ఈ పాట ప్రతి ఒక్కరికీ ప్రైమ్ ఛాయిస్ అవుతుంది అని చిత్ర బృందం తెలిపింది.

# చెత్త రికార్డ్ కొట్టిన శంకర్?



తమిళటాప్ డైరెక్టర్శంకర్ గురించి కొత్తగా చెప్పాల్సిన పని లేదు. తెలుగులో కూడా ఆయన తిరుగులేని ఫాలోయింగ్ సంపాదించుకున్నాడు.ఆయన మొదటి సినిమా 'జెంటిల్‌మన్' తమిళంతో పాటు తెలుగులో కూడా పెద్ద బ్లాక్‌బస్టర్ అయింది. ఇక ఆ తర్వాత ప్రేమికుడు, భారతీయుడు, ఒకే ఒక్కడు, అపరిచితుడు, శివాజీ ఇంకా రోబో.. ఇలా తిరుగులేని బ్లాక్ బస్టర్స్ అందుకున్న ఘనత ఆయన సొంతం. అయితే శంకర్ కి మధ్య మధ్యలో ఫ్లోప్స్ కూడా పడ్డాయి.తన స్థాయికి తగని సినిమాలు కూడా కొన్ని అందించాడు శంకర్. అందులో 'బాయ్స్' మొదటిది. అయినా ఆ చిత్రాన్ని ఫ్లాప్ అనలేం. ఉన్నంతలో బాగానే ఆడింది. ఆ తర్వాత 'ఐ'తో నిరాశపరిచాడు. దానికీ మంచి ఓపెనింగ్స్ వచ్చాయి. అందులో శంకర్ కష్టాన్ని జనం గుర్తించారు. '2.0'కు కూడా మిక్స్‌డ్ రెస్పాన్స్ వచ్చినా కలెక్షన్లకు ఢోకా లేకపోయింది. 30 సంవత్సరాల కెరీర్లో శంకర్‌కు ప్రేక్షకుల నుంచి పూర్తిగా తిరస్కారం ఎప్పుడూ రాలేదు. ఆయన సినిమాలకు మిక్స్డ్ రెస్పాన్స్ వచ్చినా కానీ దర్శకుడిగా తన స్థాయి అంతగా పడిపోలేదు. కానీ ఇప్పుడు మాత్రం ప్రేక్షకుల నుంచి ఔట్ రైట్ రిజెక్షన్ బాగా ఎదుర్కొన్నాడు శంకర్. 'భారతీయుడు-2' సినిమాకి ప్రేక్షకులు పూర్తిగా ముఖం చాటేశారు. అంతో ఇంతో తెలుగు ప్రేక్షకులే తొలి రోజు మంచి ఓపెనింగ్స్ ఇచ్చారు తప్ప.. ఓవరాల్‌గా చూస్తే ఈ సినిమా మాత్రం ఆల్ టైం డిజాస్టర్లలో ఒకటైపోయింది. ఫుల్ రన్లో 50 కోట్ల గ్రాస్ రావడం కూడా కష్టమవుతోందంటే ప్రేక్షకులు ఈ సినిమా పట్ల ఎంత వ్యతిరేక భావాన్ని చూపించారో పూర్తిగా అర్థం చేసుకోవచ్చు.



# ఈ టాలీవుడ్ హీరో అంటే సాయి పల్లవికి ఇష్టమట?

లేడీ పవర్ స్టార్ గా తెలుగు ప్రేక్షకులకి బాగా కనెక్ట్ అయ్యారు సాయి పల్లవి.. ప్రస్తుతం వరుస సినిమాలతో గ్యాప్ లేకుండా ఫుల్ బిజీగా గడిపేస్తుంది సాయి పల్లవి. మొన్నీమధ్య సినిమాలకు చిన్న గ్యాప్ ఇచ్చిన ఈ న్యాచురల్ బ్యూటీ ఇప్పుడు వరుస సినిమాలను చేస్తుంది. ప్రస్తుతం అక్కినేని హీరో నాగచైతన్యతో కలిసి ఓ పాన్ ఇండియామూవీ చేస్తుంది. తండేల్ అనే ఇంట్రస్టింగ్ టైటిల్ తో ఈ సినిమా తెరకెక్కుతోంది. మత్స్యకారుల జీవిత కథ ఆధారంగా ఈ మూవీ ఉంటుందని తెలుస్తోంది. ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ఈ మూవీతో పాటే బాలీవుడ్ లో కూడా అడుగుపెట్టనుంది సాయి పల్లవి. అక్కడ భారీ బడ్జెట్ తో తెరకెక్కుతోన్న రామాయణం మూవీలో సీతమ్మ పాత్రలో కనిపించనుంది ఈ నేచురల్ బ్యూటీ. ఇటీవలే ఈ మూవీ నుంచి కొన్ని ఫోటోలు లీక్ అయ్యి వైరల్ అయ్యాయి. ఇక ఆ ఫొటోల్లో రణబీర్ కపూర్ రాముడిగా కనిపించగా సీతగా సాయి పల్లవి అందంగా చూడముచ్చటగా కనిపించి మెప్పించింది. ఇక ఇదిలా ఉంటే సాయి పల్లవికి ఓ టాలీవుడ్ స్టార్ హీరో అంటే చాలా ఇష్టమట.. ఆ హీరో అంటే సాయి పల్లవికి ఎంతో అభిమానం అంటే ఓ ఇంటర్వ్యూలో ఇదే విషయాన్నీ సాయి పల్లవి స్వయంగా చెప్పడం జరిగింది.. ఇక ఆ హీరో ఎవరో కాదు మెగాస్టార్ చిరంజీవి. సాయి పల్లవికి మెగాస్టార్చిరంజీవి అంటే చాలా ఇష్టమట. ముఖ్యంగా ఆయన నటన, డైలాగ్ డెలివరీ, డాన్స్ అంటే తనకు చాలా ఇష్టం అని సాయి పల్లవి చెప్పుకొచ్చింది. దాంతో చాలా మంది కూడా షాక్ అవుతున్నారు.